TG/TEL/25/A3731

# నిజం
## దృష్టి తెలుగు న్యూస్


WANTED
రిపోర్టర్లు కావలెను
నిజం దృష్టి తెలుగు న్యూస్
దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
సెల్: 9247842354

హైదరాబాద్ | ఎడిటర్: వరుదు సుజాత | సంపుటి:-1 | సంచిక:-122 | పేజీలు:-4 | ఆదివారం 12-04-2026

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

# నాటో దేశాల తీరుపై ట్రంప్ మరోసారి విసుర్లు



- కాల్పుల విరమణపై అమెరికా, ఇరాన్ మధ్య చర్చలకు రంగం సిద్ధం
- పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరగనున్న కీలక భేటీ
- ఇజ్రాయెల్ దాడులతో చర్చలకు అర్థం లేదన్న ఇరాన్ అధ్యక్షుడు
- మిత్రదేశాలైన నాటోపై మరోసారి విరుచుకుపడిన డొనాల్డ్ ట్రంప్

అమెరికా, ఇరాన్ మధ్య కాల్పుల విరమణకు సంబంధించి కీలక చర్చలకు రంగం సిద్ధమైంది. ఇందుకు పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా నిలవనుంది. చర్చల కోసం ఇరు దేశాల ప్రతినిధి బృందాలు గురువారం రాత్రికి ఇస్లామాబాద్‌కు చేరుకున్నాయి. ఈ భేటీ కోసం భారీ - మిగతా 2 లో

# ఇజ్రాయెల్ ఒక దుర్మార్గమైన, మానవాళికి శాపమైన దేశం

- పాక్ మంత్రి సంచలన వ్యాఖ్యలు
- ఇజ్రాయెల్‌పై పాక్ రక్షణ మంత్రి వ్యాఖ్యలతో దౌత్య వివాదం
- లెబనాన్‌లో ఇజ్రాయెల్ 'జాతి నిర్మూలన'కు పాల్పడుతోందని ఆరోపణ
- మధ్యవర్తిగా వ్యవహరిస్తూ ఇలాంటి వ్యాఖ్యలు సరికాదన్న ఇజ్రాయెల్
- అమెరికా-ఇరాన్ శాంతి చర్చలకు ఆతిథ్యం ఇస్తున్న వేళ తాజా పరిణామం
- ప్రమాదంలో అమెరికా-ఇరాన్ కాల్పుల విరమణ ఒప్పందం



అమెరికా-ఇరాన్ మధ్య కీలక శాంతి చర్చలకు ఆతిథ్యం ఇచ్చేందుకు సిద్ధమవుతున్న పాకిస్థాన్‌కు ఊహించని దౌత్యపరమైన చిక్కు ఎదురైంది. లెబనాన్‌లో ఇజ్రాయెల్ "జాతి నిర్మూలన"కు పాల్పడుతోందంటూ పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ చేసిన తీవ్ర వ్యాఖ్యలు పెను దుమారం రేపాయి. ఈ వ్యాఖ్యలపై ఇజ్రాయెల్ తీవ్రంగా స్పందించడంతో, ఇరు దేశాల మధ్య మాటల యుద్ధం మొదలైంది. ఇస్లామాబాద్‌లో అమెరికా-ఇరాన్ చర్చలు జరగాల్సి ఉండగా, ఖవాజా ఆసిఫ్ సోషల్ మీడియా వేదికగా ఇజ్రాయెల్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. "ఇజ్రాయెల్ ఒక దుర్మార్గమైన, మానవాళికి శాపమైన దేశం. - మిగతా 2 లో

# టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్ న్యూస్ పెరిగిన కరవు భత్యం



- తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు 2.1 శాతం డీఏ పెంపు
- 50.7 శాతం నుంచి 52.8 శాతానికి చేరిన కరవు భత్యం
- జనవరి 2026 నుంచి అమల్లోకి రానున్న పెంపు
- సంస్థపై నెలకు రూ.2.82 కోట్ల అదనపు ఆర్థిక భారం

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఉద్యోగుల కరవు భత్యం (డీఏ) 2.1 శాతం- మిగతా 2 లో

## సీఎస్ఆర్‌ను ఖర్చులా కాదు..
# భాగస్వామ్యంగా చూడండి

- ★కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద సమాజాభివృద్ధికి చేసేది ఖర్చులా కాకుండా భాగస్వామ్యంగా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు.
- ★ప్రభుత్వం విద్య, వైద్యం, జల వనరుల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తుందని.. కంపెనీలు వీటితో పాటు తమకు ఇష్టమైన ఏ రంగాన్నైనా ఎంచుకొని సీఎస్ఆర్ నిధులు వినియోగించాలని సూచించారు.అయితే కంపెనీలు సీఎస్ఆర్ కింద చేస్తున్న వ్యయం వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు




కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కింద సమాజాభివృద్ధికి చేసేది ఖర్చులా కాకుండా భాగస్వామ్యంగా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. ప్రభుత్వం విద్య, వైద్యం, జల వనరుల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తుందని.. కంపెనీలు వీటితో పాటు తమకు ఇష్టమైన ఏ రంగాన్నైనా ఎంచుకొని సీఎస్ఆర్ నిధులు వినియోగి ంచాలని సూచించారు. అయితే కంపెనీలు సీఎస్ఆర్ కింద చేస్తున్న వ్యయం వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు. ప్రభుత్వంతో పాటు కంపెనీలు కలిపి చేసే వ్యయంతో తెలంగాణ విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్యం ఉన్న వారిగా తీర్చిదిద్ది భవిష్యత్ అవకాశాలను

# గుంపు మేస్త్రీ అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా కల్వకుంట్ల కవిత ఘాటు విమర్శలు



- ★జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో భారీ ఎత్తున అవినీతి జరుగుతోందన్న కవిత
- ★ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో రేవంత్ కనుసన్నల్లోనే పనులు జరుగుతున్నాయని ఆరోపణ
- ★నిధులు దారిమళ్లిస్తున్నారంటూ విమర్శలు

హైదరాబాద్ నగరాభివృద్ధి ముసుగులో జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో భారీ ఎత్తున అవినీతి జరుగుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు - మిగతా 2 లో

# చంద్రుడిని చుట్టి వస్తున్న ఆర్టెమిస్-2.. నేడు భూమిపైకి!



- ➢చంద్రుడిని చుట్టి భూమికి తిరుగు ప్రయాణమైన నాసా ఆర్టెమిస్-2
- ➢అంతరిక్ష యాత్రలో అపోలో-13 రికార్డును అధిగమించిన వ్యోమగాములు
- ➢పసిఫిక్ మహాసముద్రంలో స్పేస్‌క్రాఫ్ట్ స్ప్లాష్‌డౌన్ ఉంటుందని ప్రకటన

మానవ అంతరిక్ష యాత్రలో అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) మరో చరిత్రాత్మక మైలురాయిని అందుకుంది. చంద్రుడి వద్దకు - మిగతా 2 లో

# ఎలక్ట్రోమ్యాగ్నటిక్, బ్లాకౌట్ బాంబులను పరీక్షించిన ఉత్తర కొరియా



కొత్త తరహా హైటెక్ ఆయుధాలను ఉత్తర కొరియా పరీక్షించింది. ఎప్పుడూ బాలిస్టిక్ క్షిపణుల ప్రయోగాలతో హోరెత్తించే ఆ దేశం ఇప్పుడు తాజాగా ఎలక్ట్రోమ్యాగ్నటిక్ వెపన్స్, కార్బన్ ఫైబర్ బాంబులను పరీక్షించింది. వీటితో పాటు న్యూ మొబైల్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను కూడా పరీక్షించినట్లు

# ఇరాన్‌తో చర్చలకు అమెరికా సిద్ధం

- ➢చర్చల కోసం పాకిస్థాన్ బయల్దేరిన అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇరాన్‌కు వార్నింగ్
- ➢ఇరాన్ నిజాయతీతో ముందుకు వస్తే స్నేహ హస్తం అందిస్తామన్న జేడీ వాన్స్
- ➢మోసం చేయాలని చూస్తే మాత్రం సహించబోమని గట్టి హెచ్చరిక



అమెరికా, ఇరాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నడుమ చర్చల ప్రక్రియకు మార్గం సుగమమవుతోంది. ఇరాన్‌తో చర్చలు జరిపేందుకు అమెరికా - మిగతా 2 లో

## భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి
# మోదీకి ఆహ్వానం!

- తుది దశకు చేరుకున్న భోగాపురం విమానాశ్రయం పనులు
- మోదీకి నాలుగు తేదీలను సూచించిన ఏపీ ప్రభుత్వం
- ఈ విమానాశ్రయంతో మారిపోనున్న ఉత్తరాంధ్ర రూపురేఖలు




ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు అయిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం (అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం) ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారవుతోంది. ఈ మెగా ప్రాజెక్టును జాతికి అంకితం చేయాల్సిందిగా కోరుతూ

## మంత్రులకు చంద్రబాబు
# సీరియస్ వార్నింగ్

- ❖ఇంకో సారి రిపీట్ కాకూడదంటూ హెచ్చరిక
- ❖మూడు గంటల పాటు కొనసాగిన కేబినెట్ సమావేశం
- ❖సమావేశానంతరం మంత్రులతో చంద్రబాబు ప్రత్యేక భేటీ
- ❖ప్రభుత్వ సమాచారం లీక్ అవుతుండటంపై సీఎం సీరియస్
- ❖మరోసారి రిపీట్ అయితే మంత్రులను బాధ్యులను చేస్తానంటూ వార్నింగ్
- ❖గతంలో ఇలాంటి లీకుల వల్లే కేబినెట్‌ను ఎన్టీఆర్ రద్దు చేశారని గుర్తు చేసిన వైనం




ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన - మిగతా 2 లో

# జగన్ పై షర్మిల విమర్శలు ఘాటుగా కౌంటర్ ఇచ్చిన రోజా




- ➢వైఎస్ పాదయాత్రకు నేటితో 23 ఏళ్లు
- ➢జగన్ పై షర్మిల విమర్శనాస్త్రాలు
- ➢కూటమికి షర్మిల దత్తపుత్రికగా మారారన్న రోజా
- ➢వైఎస్ఆర్‌ను వ్యతిరేకించిన చంద్రబాబుతో కలవడంపై ఫైర్

వైసీపీ అధినేత జగన్‌పై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేసిన విమర్శలకు వైసీపీ నేత రోజా గట్టిగా బదులిచ్చారు. కూటమి పార్టీలకు షర్మిల దత్తపుత్రికగా మారారని - మిగతా 2 లో

# ట్రెండ్ ను ఫాలో కావొద్దు సవాళ్లను స్వీకరించండి

బెంగళూరులో నారా లోకేశ్



- బెంగళూరు గ్రీన్‌వుడ్ హై స్కూల్ గ్రాడ్యుయేషన్ వేడుకల్లో మంత్రి లోకేశ్
- సవాళ్లను స్వీకరించి లక్ష్యంపై దృష్టి పెట్టాలని యువతకు సూచన
- షార్ట్ కట్ల ప్రపంచంలో నైతికతే గొప్ప బలమని ఉద్బోధ
- ఏపీ, విశాఖ అభివృద్ధిలో సత్వా గ్రూప్ భాగస్వామి కానుందని వెల్లడి

యువత సవాళ్లను స్వీకరించి ముందుకు సాగాలని, ట్రెండ్‌ను అనుసరించకుండా నిర్దిష్ట లక్ష్యంపై దృష్టి - మిగతా 2 లో

నిజం
దృష్టి తెలుగు న్యూస్
TG/TEL/25/A3731
ఆదివారం 12-04-2026

## నాటో దేశాల తీరుపై ట్రంప్ మరోసారి విసుర్లు

**మొదటిపేజీ తరువాయి** – భద్రతా ఏర్పాట్లు చేసినట్లు పాక్ ప్రధాని కార్యాలయం ప్రకటించింది. చర్చలకు వచ్చే బృందాలకు పూర్తి సహకారం అందిస్తామని ప్రధాని షెహబాజ్ షరీఫ్ హామీ ఇచ్చారు. అయితే, ఈ చర్చలకు ముందే ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు చేయడాన్ని ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియన్ తీవ్రంగా తప్పుపట్టారు. ఇది కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని, ఇలాంటి పరిస్థితుల్లో చర్చలు జరపడం అర్థరహితమని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, నాటో మిత్రదేశాలపై మరోసారి తన అసహనాన్ని వ్యక్తం చేశారు. "ఒత్తిడి చేస్తే తప్ప మనల్ని నిరాశపరిచే నాటో సహా మిత్ర దేశాలకు ఏమీ అర్థం కాదు" అని ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో పోస్ట్ చేశారు. గతంలో ఇరాన్‌పై చర్యలు, హర్మూజ్ జలసంధి వద్ద భద్రత విషయంలో నాటో దేశాలు సహకరించలేదని ట్రంప్ తీవ్ర అసంతృప్తితో ఉన్న సంగతి తెలిసిందే.

## ఇజ్రాయెల్ ఒక దుర్మార్గమైన, మానవాళికి శాపమైన దేశం..

**మొదటిపేజీ తరువాయి** – పాలస్తీనా భూభాగంలో ఏర్పడిన ఈ క్యాన్సర్ లాంటి దేశాన్ని సృష్టించిన వారు నరకంలో కాలిపోవాలి," అని ఆయన వ్యాఖ్యానించారు. గాజా, ఇరాన్ తర్వాత ఇప్పుడు లెబనాన్‌లో ఇజ్రాయెల్ రక్తపాతం సృష్టిస్తోందని ఆరోపించారు. అసిఫ్ వ్యాఖ్యలను ఇజ్రాయెల్ తీవ్రంగా ఖండించింది. ఇవి అత్యంత దారుణమైనవని, తమ దేశ వినాశనాన్ని కోరేలా ఉన్నాయని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి కార్యాలయం పేర్కొంది. "శాంతి మధ్యవర్తిగా చెప్పుకుంటున్న దేశం నుంచి ఇలాంటి వ్యాఖ్యలను ఎంతమాత్రం సహించలేం" అని స్పష్టం చేసింది. ఇవి యూదు వ్యతిరేక వ్యాఖ్యలని, తమ దేశాన్ని నాశనం చేయాలని పిలుపునిస్తున్న ఉగ్రవాదుల నుంచి ఇజ్రాయెల్ తనను తాను రక్షించుకుంటుందని విదేశాంగ మంత్రి గిడియాన్ సార్ హెచ్చరించారు. అమెరికా–ఇరాన్ మధ్య రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంలో పాకిస్థాన్ కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు ఈ దౌత్యపరమైన వివాదం ఇస్లామాబాద్ మధ్యవర్తిత్వ ప్రయత్నాలకు పెద్ద అడ్డంకిగా మారింది. మరోవైపు, హర్మూజ్ జలసంధిలో చమురు రవాణాకు ఇబ్బందులు తలెత్తడంతో అమెరికా–ఇరాన్ కాల్పుల విరమణ కూడా ప్రమాదంలో పడింది. ఒప్పందం ప్రకారం ఇరాన్ నడుచుకోవడం లేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోపించడం ఉద్రిక్తతలను మరింత పెంచుతోంది.

## జగన్ పై షర్మిల విమర్శలు... ఘాటుగా కౌంటర్ ఇచ్చిన రోజా

**మొదటిపేజీ తరువాయి** – విమర్శించారు. "అలాంటి మీకు మా నాయకుడు జగన్ గురించి మాట్లాడే అర్హత ఉందా?" అని రోజా సూటిగా ప్రశ్నించారు. "కోట్లాది మంది దేవుడిగా పూజించే వైయస్ఆర్ గారిని జీవితాంతం వ్యతిరేకించిన చంద్రబాబుతో చేతులు కలిపింది మీరు కాదా? జగన్ గారి పతనం కోసం తపనపడుతున్నది మీరు కాదా? జాతీయ స్థాయిలో కూటమి పార్టీలను కాంగ్రెస్ వ్యతిరేకిస్తే మీరు మాత్రం ఇక్కడ ఎందుకు చేతులు కలిపారో ప్రజలకు తెలియదనుకుంటున్నారా? వైయస్ఆర్ గారికి నిజమైన వారసుడు మా జగనన్నే అని ప్రజలు ఎప్పుడో నిర్ణయించారు. రాష్ట్ర రాజకీయాలను, ప్రజల భవిష్యత్తును పేకాటగా చూస్తున్న మీకు రాజకీయ పరిణితి ఏ మాత్రం ఉందో అర్థమవుతోంది" అంటూ రోజా విమర్శనాస్త్రాలు సంధించారు.

## టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్ న్యూస్... పెరిగిన కరవు భత్యం

**మొదటిపేజీ తరువాయి** – పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారికంగా ప్రకటించారు. తాజా పెంపుతో ఆర్టీసీ ఉద్యోగుల డీఏ 50.7 శాతం నుంచి 52.8 శాతానికి చేరింది. ఈ నిర్ణయంతో సుమారు 38 వేల మందికి పైగా ఆర్టీసీ సిబ్బందికి లబ్ధి చేకూరనుంది. డీఏ పెంపు నిర్ణయం 2026 జనవరి నుంచే అమల్లోకి వస్తుందని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలల బకాయిలను రాబోయే నెలల్లో సప్లిమెంటరీ బిల్లుల ద్వారా విడతలవారీగా చెల్లించనున్నట్లు తెలిపారు. ఈ డీఏ పెంపు వల్ల ఆర్టీసీపై ప్రతి నెలా అదనంగా రూ.2.82 కోట్ల ఆర్థిక భారం పడనుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉందని, ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని పునరుద్ఘాటించారు. సాధారణంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉద్యోగులకు ఏటా జనవరి, జులై నెలల్లో డీఏను సవరిస్తారు. గత ఏడాది జులైలో కూడా ఆర్టీసీ ఉద్యోగులకు ప్రభుత్వం 2.1 శాతం డీఏ పెంచింది. తాజాగా మరోసారి డీఏను పెంచుతూ నిర్ణయం తీసుకోవడం పట్ల ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 'మహాలక్ష్మి' పథకం ఆర్టీసీకి ఆర్థికంగా ఊతమిస్తోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగి, సంస్థ ఆదాయం వృద్ధి చెందింది. గత ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి నాటికి ఆర్టీసీ సుమారు రూ.954 కోట్ల నిర్వహణ లాభాన్ని ఆర్జించింది. మహాలక్ష్మి పథకానికి సంబంధించిన రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఆర్టీసీకి చెల్లిస్తుండటంతో సంస్థ కార్యకలాపాలు సజావుగా సాగుతున్నాయి. ఇదే సమయంలో కొత్త బస్సులను కొనుగోలు చేసి, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడం ద్వారా లాభాలను మరింత పెంచుకోవాలని ఆర్టీసీ యాజమాన్యం ప్రణాళికలు రచిస్తోంది.

## గుంపు మేస్త్రీ అంటూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా కల్వకుంట్ల కవిత ఘాటు విమర్శలు

కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. ఈరోజు మీడియాతో మాట్లాడిన ఆమె, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రధానంగా హెచ్ఎండీఏ పరిధిలో సుమారు 35 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను విక్రయానికి పెట్టారని, అయితే ఆ నిధులను నగర అభివృద్ధికి వెచ్చించకుండా దారి మళ్లిస్తున్నారని ఆమె ఆరోపించారు. హెచ్ఎండీఏకు చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా స్వయంగా ముఖ్యమంత్రే ఉన్నారని గుర్తు చేస్తూ, ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌లో ఆయన అనుచరుల కనుసన్నల్లోనే పనులు జరుగుతున్నాయని ధ్వజమెత్తారు. ముఖ్యంగా టెండర్ల ప్రక్రియలో నిబంధనలను తుంగలో తొక్కారని కవిత ఆరోపించారు. గతంలో నామినేషన్ పద్ధతిలో జరిగిన పనుల కంటే, రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత సుమారు 1,140 కోట్ల రూపాయల కాంట్రాక్టులను అదే పద్ధతిలో అప్పగించారని, ఇది ఆర్థిక శాఖ నిబంధనలకు విరుద్ధమని ఆమె పేర్కొన్నారు. పారదర్శకమైన టెండర్ల ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండికొట్టి, కేవలం అవినీతి కోసమే 'ఫ్యూచర్ సిటీ' పేరుతో సరికొత్త నాటకాలకు తెరలేపారని విమర్శించారు. జీహెచ్ఎంసీ పాలన ప్రస్తుతం 'గుంపు మేస్త్రి' చేతుల్లో చిక్కి మహా అవినీతికి నిలయంగా మారిందని ఆమె వ్యాఖ్యానించారు. ఔటర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో గతంలో సిట్ వేయించిన ముఖ్యమంత్రి, ఇప్పుడు అదే కాంట్రాక్టును ఎలా కొనసాగిస్తున్నారని ఆమె ప్రశ్నించారు.

## చంద్రుడిని చుట్టి వస్తున్న ఆర్టెమిస్-2.. నేడు భూమిపైకి!



**మొదటిపేజీ తరువాయి** – పంపిన ఆర్టెమిస్–2 మిషన్ విజయవంతంగా తన యాత్రను ముగించుకుని భూమికి తిరుగు ప్రయాణమైందని నాసా ప్రకటించింది. ఏప్రిల్ 1న నింగిలోకి దూసుకెళ్లిన ఈ స్పేస్‌క్రాఫ్ట్, చంద్రుడి చుట్టూ చక్కర్లు కొట్టి ప్రస్తుతం భూమి వైపు వస్తోంది. ఏప్రిల్ 10న రాత్రి 8:07 గంటలకు (అమెరికా కాలమానం ప్రకారం) పసిఫిక్ మహాసముద్రంలో స్ప్లాష్‌డౌన్ అవుతుందని అంచనా వేస్తున్నారు. సుమారు 50 ఏళ్ల తర్వాత మానవులను లోతైన అంతరిక్షంలోకి తీసుకెళ్లిన ఈ యాత్ర ప్రపంచవ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ మిషన్‌లో భాగంగా నలుగురు వ్యోమగాములు---రీడ్ వైజ్‌మన్, విక్టర్ గ్లోవర్, క్రిస్టినా కోచ్, జెరెమీ హాన్సెన్---భూమి నుంచి 2,48,655 మైళ్ల దూరం ప్రయాణించి సరికొత్త రికార్డు సృష్టించారు. గతంలో అపోలో–13 మిషన్ నెలకొల్పిన రికార్డును ఇది అధిగమించింది. యాత్రలో అత్యంత దూరపు పాయింట్‌కు చేరినప్పుడు భూమికి, స్పేస్‌క్రాఫ్ట్‌కు మధ్య దూరం 2,52,756 మైళ్లుగా నమోదైంది. ఈ 10 రోజుల యాత్ర ముఖ్య ఉద్దేశం.. స్పేస్ లాంచ్ సిస్టమ్ (ఎస్ఎల్ఎస్) రాకెట్, ఓరియన్ స్పేస్‌క్రాఫ్ట్ పనితీరును వ్యోమగాములతో లోతైన అంతరిక్ష వాతావరణంలో పరీక్షించడమే. భవిష్యత్తులో చంద్రుడిపైకి మళ్లీ మనుషులను పంపే లక్ష్యంలో ఈ మిషన్ ఒక కీలక ముందడుగు అని నాసా అధికారులు తెలిపారు. సరికొత్త సరిహద్దులను అన్వేషించాలన్న నాసా నిబద్ధతకు ఈ విజయం నిదర్శనమని నాసా అధికారి డాక్టర్ లోరీ గ్లేజ్ అన్నారు. భవిష్యత్తులో చంద్రుడిపై మానవ శాశ్వత నివాసాన్ని ఏర్పాటు చేసేందుకు ఈ ఆర్టెమిస్–2 యాత్ర మార్గం సుగమం చేసిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# మంత్రులకు చంద్రబాబు సీరియస్ వార్నింగ్

**మొదటిపేజీ తరువాయి** – ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలతో ముగిసింది. సుమారు మూడు గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ భేటీలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన అంశాలతో పాటు, కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానాలు చేశారు.అయితే, అజెండా అంశాలపై చర్చ ముగిసిన తర్వాత మంత్రులతో ప్రత్యేకంగా సమావేశమైన ముఖ్యమంత్రి, ప్రభుత్వ సమాచారం లీక్ అవుతున్న తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేబినెట్ అజెండా, ఇతర రహస్య వివరాలు సమావేశానికి ముందే బయటకు రావడంపై మంత్రులను నిలదీశారు. గతంలో ఇలాంటి లీకుల కారణంగానే ఎన్టీఆర్ తన కేబినెట్‌ను రద్దు చేయాల్సి వచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతమైతే సంబంధిత మంత్రులనే బాధ్యులను చేస్తూ కఠిన చర్యలు తీసుకుంటానని స్పష్టమైన హెచ్చరిక జారీ చేశారు. ప్రభుత్వ పథకాల అమలు తీరుపై కూడా ముఖ్యమంత్రి మంత్రులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా 'జలధార' పథకం ప్రయోజనాలు ప్రజల్లోకి బలంగా వెళ్లేలా అవగాహన కల్పించాలని సూచించారు. భూములకు సంబంధించిన పాస్‌బుక్స్ పంపిణీ వ్యవహారంపై రెవెన్యూ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని... మంత్రులు, అధికారులు నెలకు కనీసం నాలుగు సార్లు జిల్లాల్లో పర్యటించి క్షేత్రస్థాయి పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే కేంద్ర ప్రభుత్వ 'సూర్య ఘర్' పథకం లక్ష్యాలను వచ్చే ఏడాది నాటికి పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రులకు స్పష్టం చేశారు. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న మహిళా బిల్లు అంశంపై కూడా కేబినెట్‌లో ప్రాథమిక చర్చ జరిగింది. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై కూడా ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది. రాబోయే మూడు నుంచి నాలుగు నెలల వ్యవధిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే అవకాశాలపై కేబినెట్ సుదీర్ఘంగా చర్చించింది. పరిపాలనలో పారదర్శకత పెంచాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ పథకాల అమలులో వేగం పెంచాలని ముఖ్యమంత్రి మంత్రులకు నిర్దేశించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్న కార్యక్రమాల వివరాలు గోప్యంగా ఉంచాలని, క్రమశిక్షణారాహిత్యాన్ని సహించేది లేదని చంద్రబాబు తేల్చిచెప్పారు.

## భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి మోదీకి ఆహ్వానం!

**మొదటిపేజీ తరువాయి** – ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధానమంత్రి మోదీకి అధికారికంగా ఆహ్వానం పంపారు. ప్రధాని షెడ్యూల్ లభ్యతను బట్టి జూలై 5 లేదా 8వ తేదీల్లో ఒక రోజును, లేనిపక్షంలో ఆగస్టు 17 లేదా 19 తేదీల్లో మరొక తేదీని ప్రారంభోత్సవానికి కేటాయించాలని ఏపీ ప్రభుత్వం విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ విమానాశ్రయ పనులు తుది దశకు చేరుకున్నాయి. సుమారు 98 శాతం పనులు ఇప్పటికే పూర్తవ్వగా, మిగిలిన ఫినిషింగ్ పనులను జూన్ 30వ తేదీ నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం అదనపు సిబ్బందిని మోహరించి రాత్రింబవళ్లు యుద్ధ ప్రాతిపదికన పనులు కొనసాగిస్తున్నారు. భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి మోదీకి ఆహ్వానం! ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు అయిన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం (అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం) ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారవుతోంది. ఈ మెగా ప్రాజెక్టును జాతికి అంకితం చేయాల్సిందిగా కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధానమంత్రి మోదీకి అధికారికంగా ఆహ్వానం పంపారు. ప్రధాని షెడ్యూల్ లభ్యతను బట్టి జూలై 5 లేదా 8వ తేదీల్లో ఒక రోజును, లేనిపక్షంలో ఆగస్టు 17 లేదా 19 తేదీల్లో మరొక తేదీని ప్రారంభోత్సవానికి కేటాయించాలని ఏపీ ప్రభుత్వం విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ విమానాశ్రయ పనులు తుది దశకు చేరుకున్నాయి. సుమారు 98 శాతం పనులు ఇప్పటికే పూర్తవ్వగా, మిగిలిన ఫినిషింగ్ పనులను జూన్ 30వ తేదీ నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం అదనపు సిబ్బందిని మోహరించి రాత్రింబవళ్లు యుద్ధ ప్రాతిపదికన పనులు కొనసాగిస్తున్నారు. ఈ అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వస్తే ఉత్తరాంధ్ర రూపురేఖలు మారిపోవడమే కాకుండా... పర్యాటక, పారిశ్రామిక రంగాలు కొత్త పుంతలు తొక్కుతాయని నిపుణులు భావిస్తున్నారు. ఇప్పటికే ఈ విమానాశ్రయాన్ని కస్టమ్స్ ఎయిర్‌పోర్ట్‌గా కేంద్రం నోటిఫై చేయగా, అంతర్జాతీయ విమానాల రాకపోకలకు అవసరమైన ఇమ్మిగ్రేషన్ హోదాను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. ఈ అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి వస్తే ఉత్తరాంధ్ర రూపురేఖలు మారిపోవడమే కాకుండా... పర్యాటక, పారిశ్రామిక రంగాలు కొత్త పుంతలు తొక్కుతాయని నిపుణులు భావిస్తున్నారు. ఇప్పటికే ఈ విమానాశ్రయాన్ని కస్టమ్స్ ఎయిర్‌పోర్ట్‌గా కేంద్రం నోటిఫై చేయగా, అంతర్జాతీయ విమానాల రాకపోకలకు అవసరమైన ఇమ్మిగ్రేషన్ హోదాను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.

## ఎలక్ట్రోమ్యాగ్నటిక్, బ్లాకౌట్ బాంబులను పరీక్షించిన ఉత్తర కొరియా

**మొదటిపేజీ తరువాయి** – ఆ దేశ మీడియా పేర్కొన్నది. మూడు రోజుల పాటు ఆ పరీక్షలు జరిగినట్లు ఉత్తర కొరియా జనరల్ కిమ్ జాంగ్ సిక్ తెలిపారు. దేశ ఆయుధ బాండాగారంలో కొత్త తరహా ఆయుధాలు చేరాయని, ఎలక్ట్రోమ్యాగ్నటిక్ సిస్టమ్‌తో పాటు కార్బన్ ఫైబర్ బాంబులు ప్రత్యేక అసెట్స్ కానున్నట్లు చెప్పారు. అయితే ఈ కొత్త తరహా ఆయుధాల గురించి ఆయన ఎక్కువ సమాచారం ఇవ్వలేదు. నార్త్ కొరియా భూభాగం నుంచి అనేక మిస్సైళ్లను లాంచ్ చేసినట్లు గుర్తించామని దక్షిణ కొరియా మిలిటరీ పేర్కొన్నది. ఆ ప్రొజెక్టైల్స్ సుమారు 240 నుంచి 700 కిలోమీటర్ల దూరం ప్రయాణించి ఉంటాయని పేర్కొన్నారు. బ్లాకౌట్ కార్బన్ ఫైబర్ బాంబ్లతో.. ఎలక్ట్రిక్ గ్రిడ్‌లు, పవర్ ప్లాంట్‌ను నిర్వీర్యం చేయవచ్చు. ఆ బాంబుల నుంచి విడుదలయ్యే గ్రాఫైట్ ఫిలమెంట్లు ఎలక్ట్రిక్ గ్రిడ్లలో షార్ట్ సర్క్యూట్ అయ్యేలా చేస్తాయి. నాన్ న్యూక్లియర్ ఎలక్ట్రోమ్యాగ్నటిక్ పల్స్ వెపన్ ఓ ప్రత్యేకమైన డివైస్. దీనితో మిలిటరీ అసెట్స్‌లో ఉన్న ఎలక్ట్రానిక్ సర్క్యూట్లను న్యూట్రలైజ్ చేయవచ్చు. రేడార్ వ్యవస్థలను, విమానాలను ఈఎంపీ వెపన్‌తో నిర్వీర్యం చేయవచ్చు. హసాంగ్–11 అణు సామర్థ్యం కలిగిన బాలిస్టిక్ క్షిపణికి కొత్త తరహా క్లస్టర్ వార్‌హెడ్‌ను అమర్చి పరీక్ష చేసినట్లు ఉత్తరకొరియా మీడియా పేర్కొన్నది.

## ఇరాన్‌తో చర్చలకు అమెరికా సిద్ధం

**మొదటిపేజీ తరువాయి** – ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ శుక్రవారం పాకిస్థాన్‌కు బయల్దేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇరాన్ నిజాయతీతో చర్చలకు వస్తే స్నేహ హస్తం అందించడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ మోసపూరితంగా వ్యవహరించాలని చూస్తే మాత్రం తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఇస్లామాబాద్‌కు బయల్దేరే ముందు జాయింట్ బేస్ ఆండ్రూస్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. "చర్చల కోసం మేం ఎదురుచూస్తున్నాం. ఇవి సానుకూలంగా జరుగుతాయని ఆశిస్తున్నాను. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పినట్లుగా, ఇరాన్ నిజాయతీతో చర్చలకు వస్తే మేం తప్పకుండా స్నేహ హస్తం అందిస్తాం. అదే సమయంలో, మాతో ఆటలాడాలని చూస్తే మా చర్చల బృందం అంత సుముఖంగా ఉండబోదని వాళ్లు తెలుసుకోవాలి" అని వాన్స్ స్పష్టం చేశారు. అధ్యక్షుడు ట్రంప్ నిర్దేశించిన స్పష్టమైన మార్గదర్శకాలతోనే తాము చర్చలకు వెళ్తున్నామని ఆయన తెలిపారు. ప్రస్తుతం అమెరికా, ఇరాన్ మధ్య రెండు వారాల కాల్పుల విరమణ అమల్లో ఉంది. ఈ నేపథ్యంలో జరుగుతున్న ఈ చర్చలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అయితే, వాన్స్ పర్యటనకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను అధికారులు ఇంకా విడుదల చేయలేదు. గల్ఫ్ ప్రాంతంలో స్థిరత్వం, ఇంధన సరఫరా వంటి అంశాల కారణంగా ఈ పరిణామాలను భారత్ నిశితంగా గమనిస్తోంది. గతంలో ఇరు దేశాల మధ్య జరిగిన చర్చలు విఫలమైన నేపథ్యంలో, తాజా ప్రయత్నాలు ఎంతవరకు ఫలిస్తాయో వేచి చూడాలి.

## ట్రెండ్ ను ఫాలో కావొద్దు... సవాళ్లను స్వీకరించండి: బెంగళూరులో నారా లోకేశ్

















సారించాలని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. బెంగళూరులోని సర్జాపూర్‌లో ఉన్న గ్రీన్‌వుడ్ హై ఇంటర్నేషనల్ స్కూల్ ఐబీడీపీ (గ్రేడ్–12) 2026 గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. షార్ట్‌కట్‌లతో నిండిన ప్రస్తుత ప్రపంచంలో నైతికతే గొప్ప బలమని లోకేశ్ అన్నారు. "కేవలం ఏం నేర్చుకున్నారన్నది కాకుండా, ఎలా ఆలోచిస్తున్నారనేదే అత్యంత ముఖ్యం. ఎవరూ చూడనప్పుడు మనం ఎలా ప్రవర్తిస్తామో అదే మన నిజమైన వ్యక్తిత్వాన్ని తెలియజేస్తుంది" అని విద్యార్థులకు హితవు పలికారు. లక్ష్య సాధనలో పట్టుదలతో ఉండాలని, ఎదురయ్యే అడ్డంకులను అవకాశాలుగా మార్చుకోవాలని సూచించారు. ఈ పర్యటన సందర్భంగా మంత్రి లోకేశ్ కీలక ప్రకటన చేశారు. ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ సత్వా గ్రూప్ ఆధ్వర్యంలో ఈ పాఠశాల నడుస్తోందని, త్వరలోనే ఈ సంస్థ ఆంధ్రప్రదేశ్, ముఖ్యంగా విశాఖపట్నం అభివృద్ధిలో భాగస్వామ్యం కాబోతోందని వెల్లడించారు. గ్రీన్‌వుడ్ హై స్కూల్ అంతర్జాతీయ స్థాయిలో పౌరులను (గ్లోబల్ సిటిజన్స్) తయారు చేస్తుండటం గర్వకారణమని ఆయన ప్రశంసించారు. అంతకుముందు, పాఠశాల ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేశ్ కు నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్కూల్‌లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఆర్ట్ గ్యాలరీ, తరగతి గదులను సందర్శించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన లోకేశ్, గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేసి అభినందనలు తెలిపారు. విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించి, వారితో కలిసి గ్రూప్ ఫోటో దిగారు.

## సీఎస్ఆర్‌ను ఖర్చులా కాదు.. భాగస్వామ్యంగా చూడండి

అందిపుచ్చుకునేలా తయా రు చేయగలమన్నారు. విద్యపై పెట్టే వ్యయాన్ని తాము భవిష్యత్ తరాలపై పెట్టే పెట్టుబడిగా భావిస్తున్నామని తెలిపారు. బుధవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. నిధులు స్థానికంగానే వినియోగించాలి రాష్ట్రంలోని మొత్తం విద్యార్థుల సంఖ్యలో 44 శాతం హైదరాబాద్ నగరంలోనే ఉన్నారని.. వారికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందని సీఎం అన్నారు. కంపెనీలు స్థానికంగా ఉన్న అన్ని మౌలిక వసతులను వినియోగించుకుంటున్నందున తమ సీఎస్ఆర్ నిధుల్లో ఎక్కువ మొత్తాన్ని అదే ప్రాంత అభివృద్ధికి కేటాయించాలని చెప్పారు. సీఎస్ఆర్ నిధుల వినియోగంలో ఇప్పటి వరకు సరైన విధానం లేనందున తాము ఒక ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఇందుకోసం నియమించామని తెలిపారు. కంపెనీల ప్రతినిధులు ఆయనతో సమన్వయం చేసుకొని తమకు ఆసక్తి ఉన్న విద్య, వైద్యం, జల వనరులు, నైపుణ్య శిక్షణ, వారసత్వ కట్టడాల పరిరక్షణ, అడవుల సంరక్షణ ఇలా దేనికైనా సీఎస్ఆర్ నిధులు వినియోగించవచ్చని సూచించారు. రహేజా గ్రూప్ రూ.50 కోట్లు, రాంకీ గ్రూప్ రూ.50 కోట్లు, యశోద ఫౌండేషన్ రూ.10 కోట్లు విద్యాభివృద్ధికి కేటాయించేందుకు ఇప్పటికే ముందుకు వచ్చాయంటూ ముఖ్యమంత్రి వారికి అభినందనలు తెలిపారు. మమ్మల్ని ఇలా ఎవరూ సంప్రదించలేదు.. సీఎస్ఆర్ నిధుల విషయంలో ఇప్పటివరకు ఇలా ఎవరూ తమను సంప్రదించలేదని కంపెనీల ప్రతినిధులు చెప్పారు. ఈ విషయంలో చొరవ తీసుకున్న సీఎంకు అభినందనలు తెలిపారు. పాఠశాల విద్య, ఆసుపత్రులు, వారసత్వ కట్టడాల పరిరక్షణపై వారు ఆసక్తి చూపారు.. సమావేశంలో రహేజా ఫౌండేషన్ నుంచి శ్రావణ్ కుమార్, రాంకీ ఫౌండేషన్ నుంచి దాక్షాయణి ఆళ్ల, యశోద ఆసుపత్రి నుంచి

నిజం
దృష్టి తెలుగు న్యూస్
TG/TEL/25/A3731
ఆదివారం 12-04-2026

## హిందూ సమ్మేళన సమితి చౌటుప్పల్

కే వి బి కృష్ణారావు హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు





**ఏప్రిల్ 11 నిజం న్యూస్:** ఈరోజు హిందూ సమ్మేళన సమితి కార్యవర్గ సమావేశం హిందూ సమ్మేళన సమితి అధ్యక్షులు కే వి బి కృష్ణారావు అధ్యక్షతన ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా రాష్ట్రీయ స్వయంసేక్ సంఘం ప్రచారక్ కృష్ణయ్య జి మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన జరగనున్న చౌటుప్పల ఉప మండల స్థాయి హిందూ సమ్మేళన కార్యక్రమంలో విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమం కొరకు జాబ్51 మందితో కూడియున్న హిందూ సమ్మేళన సమితిని ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళనం బ్రో చర్ విడుదల చేయనైనది. కార్యక్రమ వేదిక నిర్వహణ నిర్వహణ అంశాలు చర్చించడమైనది. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళన సమితి ప్రధాన కార్యదర్శి కొసనం రామిరెడ్డి , కోశాధికారి కర్నాటి శ్రీనివాస్ మరియు 48 మంది కార్యవర్గం పాల్గొన్నారు.

## నవభారత దీప్తి మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



**ఏప్రిల్ 11 నిజం న్యూస్:** సత్తుపల్లి ప్రధాన రహదారిలో మహాత్మ జ్యోతిబాపూలే 200వ జయంతి ఉత్సవాలను జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ నాయకత్వం వహించగా, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు పాల్గొని మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలు అపారమని కొనియాడారు. జ్ఞానం కొందరికే పరిమితం కాకుండా అందరికీ అందాలని ఆయన కృషి చేశారని, బాలికల విద్య కోసం పాఠశాలలు స్థాపించి విద్యా విప్లవానికి నాంది పలికారని గుర్తుచేశారు. మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ద్వారా సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయాలకు పునరంకితం కావడమే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రెహానా కమల్ పాషా, మార్కెట్ కమిటీ చైర్మన్ దొమ్మ ఆనంద్ బాబు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, కౌన్సిలర్లు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## మిడ్జిల్ మండల కేంద్రంలో 65 కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో అవినీతి బయటపెడతాం -- ఎమ్మెల్యే

జూన్ 23న సీఎం రేవంత్ రెడ్డి మిడ్జిల్ పర్యటన

ఉమ్మడి మిడ్జిల్, ఉర్కొండ అభివృద్ధికి భారీ నిధులు -- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**ఏప్రిల్ 11 నిజం న్యూస్:** మిడ్జిల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 65 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గారు మాట్లాడుతూ, జడ్చర్ల నియోజకవర్గంలో దాదాపు ప్రతి గ్రామానికి, తండాలకు బీటీ రోడ్లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, ట్రిబుల్ ఐటీ కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను మంజూరు చేయడం ద్వారా పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు కృషి చేస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు జూన్ 23న మిడ్జిల్ మండల కేంద్రానికి రానున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ఆ రోజు మిడ్జిల్ మండలం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందుతుందని అన్నారు. ఉమ్మడి మిడ్జిల్, ఉర్కొండ మండలాల అభివృద్ధికి భారీ ఎత్తున నిధులను సీఎం మంజూరు చేస్తారని స్పష్టం చేశారు. అలాగే, మిడ్జిల్ మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణంలో సుమారు 42 లక్షల రూపాయల అవినీతి జరిగిందని, ఉర్కొండలో కూడా ఇదే పరిస్థితి నెలకొన్నదని ఆరోపించారు. ఈ అంశంపై త్వరలోనే పూర్తి ఆధారాలతో ప్రజల ముందుకు తీసుకువస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చావీజ మార్కెట్ చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి గారు, ఎమ్మార్వో స్వప్న మిడ్జిల్ గ్రామ సర్పంచ్ ఎడ్ల శంకర్ మాజీ ఎంపిటిసి ఎండి గౌస్ వివిధ గ్రామ సర్పంచులు వార్డ్ మెంబర్లు ,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**ఏప్రిల్ 11 నిజం న్యూస్:** మిడ్జిల్ మండల కేంద్రంలో అంబేద్కర్ భవన వద్ద జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బరిగెల దేవయ్య ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజంలోని అంటరానితనం, కులవివక్షను రూపుమాపడంతో పాటు మహిళా విద్యను ప్రోత్సహించిన మహనీయుడు జ్యోతిబాపూలే అని కొనియాడారు. జ్యోతిబాపూలే ఆశయాలను ప్రతీ ఒక్కరూ కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల శంకర్ ముదిరాజ్, అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు బాలయ్య, బుచ్చయ్య , బరిగెల వెంకటయ్య, రాములు, మావిళ్ళ వెంకటయ్య, వెంకట సాగర్, మాజీ ఎంపీపీ సుదర్శన్, మాజీ ఎంపిటిసి గౌస్, శ్రీనివాస్, వార్డు సభ్యులు కురుమయ్య, రమేష్, రాములు, సురేష్, భారత్, అశోక్, జహీర్, శివ, నాయకులు సురేష్ మాదిగ, నరేందర్ రెడ్డి, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## సమానత్వంకై మహాత్మా జ్యోతిబాపూలే చేసిన కృషి చిరస్మరణీయం.

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



**ఏప్రిల్ 11 నిజం న్యూస్:** సామాజిక న్యాయం, విద్యా విస్తరణ, సమానత్వం కోసం మహాత్మ జ్యోతిబాపూలే చేసిన కృషి చిరస్మరణీయమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, వివిధ శాఖల అధికారులు, బి. సి. సంఘాల ప్రతినిధులతో కలిసి మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక న్యాయం, విద్యా విస్తరణ, సమానత్వం కోసం మహాత్మ జ్యోతిబాపూలే విశేష కృషి చేశారని తెలిపారు. పేదలు, మహిళలు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అందించిన సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు. మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో సమానత్వం కోసం, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, వివిధ బి.సి. సంఘాల ప్రతినిధులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఏఎల్ ఓబీసీ అధ్యక్షుడు రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో పూలే 199వ జయంతి వేడుకలు





**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 11:** సమాజంలో అణచివేతకు గురవుతున్న వర్గాల సాధికారత కోసం, మహిళా విద్య కోసం జీవితాన్ని ధారపోసిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని హెచ్‌ఏఎల్ (నాబా) యాక్సెసరీస్ విభాగం సీఈఓ సత్యనారాయణ కొనియాడారు. శనివారం హెచ్‌ఏఎల్ ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలే 199వ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.

**ఘన నివాళులు అర్పించిన ప్రముఖులు:** సంఘం అధ్యక్షుడు రవికుమార్ ముదిరాజ్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెచ్‌ఏఎల్ యాక్సెసరీస్ విభాగం సీఈఓ సత్యనారాయణ హాజరుకాగా, గౌరవ అతిథులుగా హైదరాబాద్ అవినిక్స్ ఈడీ రామ్మోహన్ రావు, సిఓపి చీఫ్ మురళీకృష్ణ, లైసన్ ఆఫీసర్ శ్రీహరి రావు విచ్చేశారు. వారు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు.

**మహిళా సాధికారతకు పూలే స్ఫూర్తి:** ఈ సందర్భంగా సీఈఓ సత్యనారాయణ మాట్లాడుతూ.. నేడు మనం అనుభవిస్తున్న హక్కులు ఎందరో మహనీయుల పోరాట ఫలితమని గుర్తుచేశారు. "దేశంలో అణచివేతకు గురవుతున్న మహిళలకు అక్షర జ్ఞానాన్ని అందించి, వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఘనత పూలేకే దక్కుతుంది. ఆయన ఆశయాలు నేటి తరానికి ఎంతో ఆదర్శప్రాయం," అని పేర్కొన్నారు.

**ప్రభుత్వానికి ఓబీసీ సంక్షేమ సంఘం విజ్ఞప్తి:** కార్యక్రమంలో ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి ముదిరాజ్ మాట్లాడుతూ.. ఓబీసీల అభివృద్ధి కోసం ప్రభుత్వం కింది డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.. ఇందులో భాగంగా ఓబీసీ రిజర్వేషన్లలో క్రీమీలేయర్ నిబంధనను పూర్తిగా ఎత్తివేయాలి, ఎన్సీఎల్ (బీజా) సర్టిఫికేట్ పొందడానికి వార్షిక ఆదాయ పరిమితిని ?15 లక్షలకు పెంచాలి, ఓబీసీల సంక్షేమం కోసం కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో ఓబీసీ అభ్యర్థులకు వయో పరిమితిని 5 ఏళ్లకు సడలించాలని కోరారు . ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు వెంకటాద్రి, ఆర్. వెంగళ్ రావు, కర్క నాగరాజ్, జీవన్, శ్రీనివాస్ బాబు, విజయ్ ప్రసాద్‌తో పాటు ఓబీసీ ఆఫీస్ బేరర్లు మధు సూధన్, చలం, కేవీ రవికుమార్, చంద్రశేఖర్, భూపాల్, భాగ్య లక్ష్మి, సాయికుమార్ గౌలికర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పూలే స్ఫూర్తితో యువత విద్యా, ఉపాధి అవకాశాలకై ఉద్యమించాలి

DYFI జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ పటేల్




కరీంనగర్ జిల్లా స్టాపర్ **ఏప్రిల్ 11 స్ఫూర్తి న్యూస్:** డివైఎఫ్ఐ (ఙఖీ×) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతిని జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ పటేల్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరేష్ పటేల్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే కులవివక్ష, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడిన మహనీయుడని పేర్కొన్నారు. అణగారిన వర్గాలకు విద్య హక్కు కల్పించి సమాన సమాజ నిర్మాణానికి పునాది వేసిన మహత్తర నాయకుడని తెలిపారు. ప్రస్తుతం దేశంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు పూలే ఆశయాలకు పూర్తి విరుద్ధమని విమర్శించారు. విద్యా రంగాన్ని పూర్తిగా ప్రైవేటీకరణ దిశగా నడిపిస్తూ పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్న అవకాశాలను హరించేస్తోందని అన్నారు. ప్రభుత్వ రంగ ఉద్యోగాలను ఖాళీగా ఉంచి, యువతను నిరుద్యోగంగా మార్చుతున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండించారు. దేశంలో నిరుద్యోగం చరిత్రలోనే అత్యధిక స్థాయికి చేరుకున్నప్పటికీ, యువతకు ఉద్యోగాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన అన్నారు, ఒకవైపు కార్పొరేట్‌లకు లాభాలు చేకూర్చే విధానాలు అమలు చేస్తూ, మరోవైపు యువత భవిష్యత్తును చీకటిలోకి నెట్టేస్తోందని విమర్శించారు. విద్య, ఉపాధి హక్కులను కాపాడుకోవాలంటే యువత మౌనం వీడి పోరాట మార్గం ఎంచుకోవాల్సిన అవసరం ఉందని, పూలే స్ఫూర్తితో సమాన హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సమాజంలో సామాజిక న్యాయం స్థాపన కోసం యువత ముందుండాలని, అదే పూలేకు నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు. డివైఎఫ్ఐ యువత సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రతి యువకుడు ఉద్యమాల్లో భాగస్వామి కావాలని నరేష్ పటేల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి శివ కుమార్,కృష్ణ నాయకులు, అజేయ్,నవీన్,చందు,దినేష్ నితిన్,తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు సూచించిన విధంగా మాత్రమే మందులు విక్రయించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**ఏప్రిల్ 11 నిజం న్యూస్:** వివిధ వ్యాధుల నియంత్రణకు వైద్యులు సూచించిన విధంగా మాత్రమే మందుల దుకాణాల నిర్వాహకులు మందులు విక్రయించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని డ్రగ్స్ ఇన్స్పెక్టర్ చందన, ఈగల్ ఫోర్స్ సి.ఐ. రవికుమార్, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు చంద్రశేఖర్, సుధాకర్ లతో కలిసి జెండా ఊపి ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మందుల దుకాణాల నిర్వాహకులు, వైద్యులు సూచించిన ప్రిస్క్రిప్షన్ ప్రకారం మాత్రమే ప్రజలకు మందులను విక్రయించాలని తెలిపారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, నిష్ణాతులైన వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉన్నారని తెలిపారు. ప్రజలు సొంత ఆలోచన ప్రకారం మందులు, సిరప్ లు వినియోగించకూడదని, వైద్యులను సంప్రదించి వారి సూచన మేరకు మందులు వినియోగించాలని తెలిపారు. నార్కోటిక్, నిషేధిత డ్రగ్స్ విక్రయం, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, మందుల విక్రయంలో మందుల దుకాణాల నిర్వాహకులు సమిష్టిగా ఉండాలని, సరైన ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎలాంటి మందులను విక్రయించకూడదని తెలిపారు. మందుల షాపుల నిర్వాహకులు సరైన అర్హత, అనుమతి తప్పనిసరిగా కలిగి ఉండాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 7 పడకలతో ఏర్పాటు చేసిన డ్రగ్స్ డి - అడిక్షన్ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు వేదవ్యాస్, ఆర్.ఎం.ఓ. భీష్మ, వైద్యాధికారులతో కలిసి ప్రారంభించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారిని సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు ఈ సెంటర్ ద్వారా వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇంటర్, డిగ్రీ, ఐ.టి.ఐ., ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలల విద్యార్థులకు మత్తు పదార్థాలు, మద్యం వలన కలిగే నష్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, అధ్యాపకులు, తల్లితండ్రులు పిల్లల ప్రవర్తనలో కలిగే మార్పులపై పర్యవేక్షించాలని, ప్రవర్తన మారిన పిల్లలను డి అడిక్షన్ సెంటర్ కు తీసుకురావాలని తెలిపారు. ఈ సెంటర్ నిర్వహణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయించడం జరుగుతుందని, స్వచ్ఛంద సంస్థలు డ్రగ్స్ నియంత్రణపై అధికారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. మత్తు పదార్థాల రవాణా, విక్రయం అంశాలపై హెల్ప్ లైన్ నంబర్లు 14416, 1908 లలో సమాచారం అందించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థులతో తాము జీవితంలో ఎలాంటి మత్తు పదార్థాలు తీసుకోబోమని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా. సునీల్ కుమార్, డా. కిరణ్ కుమార్, నర్సింగ్ అధికారులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## పలు గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం...



మోర్తాడ్ మండల **ఏప్రిల్ 11 నిజం న్యూస్:** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలం సుంకెట్ గ్రామంలో సహకార సంఘం ఐ.కె.పి. ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఘనంగా ప్రారంభించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య. వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న. ముఖ్య అతిథులుగా విచ్చేసి వరి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సుంకెట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.సి. గంగాధర్ మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం పూర్తిస్థాయిలో రైతు పక్షపాతి అని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం పంటలకు సరైన మద్దతు ధర నిర్ణయించకుండా చేతులెత్తేసినా రైతులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. రైతులు దళారుల చేతిలో చిక్కి నష్టపోవద్దని, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రూ. 2320 గ్రేడ్-ఏ రకానికి రూ. 2320, సాధారణ రకానికి రూ. 2300 వరకు ఉండవచ్చు. మీ డేటా ప్రకారం రూ. 2389 పొందేలా ప్రభుత్వ కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సుంకెట్ లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం రైతు పక్షపాతి రేవంత్ సర్కార్ నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలం సుంకెట్, వడ్డాట్, మోర్తాడ్ గ్రామంలో గల సహకార సంఘం ఐ.కె.పి. ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని శనివారం రోజున కమ్మర్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలేపు నర్సయ్య, వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముత్యాల రాములు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వై. శ్రీ., జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సుంకెట్ గంగా నరసయ్య, ఆయా గ్రామాల సర్పంచులు భోగా నిత్య నందు, ఎర్రం శ్రీనివాస్ అధ్యక్షతన, ముఖ్య అతిథులుగా విచ్చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించి వరికి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు మాట్లాడారు. సుంకెట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.సి. గంగాధర్ మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం పూర్తిస్థాయిలో రైతు పక్షపాతి అని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం పంటలకు సరైన మద్దతు ధర నిర్ణయించకుండా చేతులెత్తేసినా రైతులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. రైతులు దళారుల చేతిలో చిక్కి నష్టపోవద్దని, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రూ. 2320 గ్రేడ్-ఏ రకానికి రూ. 2320, సాధారణ రకానికి రూ. 2300 వరకు ఉండవచ్చు. మీ డేటా ప్రకారం రూ. 2389 పొందేలా ప్రభుత్వ కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు ఇంచార్జ్ ఆనంద్. సుంకెట్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఎం.సి.గంగాధర్. ఉప అధ్యక్షుడు వినోద్ నాయక్.సర్పంచ్ వనజ గౌడ్. ఉప సర్పంచ్ ఆకుల రాజేశ్వర్. వీరితో పాటు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు. కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు. మహిళలు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు ఇంచార్జ్ ఆనంద్. సుంకెట్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఎం.సి.గంగాధర్. ఉప అధ్యక్షుడు వినోద్ నాయక్. సర్పంచ్ వనజ గౌడ్.ఉప సర్పంచ్ ఆకుల రాజేశ్వర్. వీరితో పాటు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు. మార్కెట్ కమిటీ డైరెక్టర్లు. ఐకెపి ఎపిఎం, సీసీలు మహేందర్, అంక్సాపూర్ శ్రీనివాస్, సంతోష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు. మహిళలు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని నాయకులు కోరారు.

## మహాత్మ జ్యోతిబాపూలే 199 వ జయంతి వేడుకలలో పాల్గొన్న టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు



**ఏప్రిల్ 11 నిజం న్యూస్:** మహాత్మా జ్యోతిబాపూలే 199 వ జయంతినీ పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా ఐడిఓసి కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి సభలో ముఖ్య అతిథిగా గౌరవ అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి. చంద్రయ్య ఐఏఎస్ పాల్గొనగా విశిష్ఠ అతిథులుగా బిసి సంక్షేమ శాఖ అధికారి భాగ్యవతి టిఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు పాల్గొని మహాత్మ జ్యోతిబా పూలే చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించడం జరిగినది. ఈ జయంతి సభలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబాపూలే చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని తెలపడం జరిగింది. ఈ జయంతి సభలో టీఎన్జీవో మంచిర్యాల టీఎన్జీవో ఉపాధ్యక్షులు కేజియా రాణి రాంకుమార్ తిరుపతి మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ బెల్లంపల్లి యూనిట్ అధ్యక్షులు వెంకటేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు మోసిన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# దానిమ్మ పండు కాదండోయ్.. ఆకులతో బోలెడు లాభాలు











దానిమ్మ పండు ఆరోగ్యానికి చాలా మంచిది. ముఖ్యంగా రక్త హీనత సమస్యతో బాధపడుతున్నవారికి ఇది బెస్ట్. దానిమ్మ పండు హిమోగ్లోబిన్ స్థాయిలను మెరుగు పరుస్తుంది. అంతే కాకుండా దీనిని ప్రతి రోజూ తినడం వలన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అయితే చాలా మంది దానిమ్మ పండుతోనే చాలా ప్రయోజనాలు అనుకుంటారు. కానీ అలా అనుకుంటే పప్పులో కాలు వేసినట్లేనంట. దానిమ్మపండుతో కంటే ఆకులతో బోలెడు ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు నిపుణులు. అవి ఏవో ఇప్పుడు తెలుసుకుందాం. చాలా మంది దానిమ్మ పండ్లు తినడానికే ఎక్కువ ఇష్టపడుతారు. ఎందుకంటే దానిమ్మ పండ్లు తినడానికి రుచిగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. అయితే పండ్ల కంటే దానిమ్మ ఆకులతోనే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంట. ముఖ్యంగా కడుపు సంబంధ సమస్యలతో బాధపడే వారికి దానిమ్మ ఆకులు చాలా మంచిదని చెప్తున్నారు ఆరోగ్య నిపుణులు. చాలా మంది దానిమ్మ పండ్లు తినడానికే ఎక్కువ ఇష్టపడుతారు. ఎందుకంటే దానిమ్మ పండ్లు తినడానికి రుచిగా ఉండటమే కాకుండా, ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. అయితే పండ్ల కంటే దానిమ్మ ఆకులతోనే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంట. ముఖ్యంగా కడుపు సంబంధ సమస్యలతో బాధపడే వారికి దానిమ్మ ఆకులు చాలా మంచిదని చెప్తున్నారు ఆరోగ్య నిపుణులు.

**1 / 5**

దానిమ్మ ఆకుల్లో మంచి ఔషధ గుణాలు ఉన్నాయంట. అందువల వీటి రసం తాగడం వలన కామెర్ల వ్యాధి, డయేరియా, మలబద్ధకం సమస్యతో బాధపడే వారు ఆ సమస్యల నుంచి త్వరగా ఉపశమనం పొందుతారంట. ముఖ్యంగా ఇది జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తుందంట. దానిమ్మ ఆకుల్లో మంచి ఔషధ గుణాలు ఉన్నాయంట. అందువల వీటి రసం తాగడం వలన కామెర్ల వ్యాధి, డయేరియా, మలబద్ధకం సమస్యతో బాధపడే వారు ఆ సమస్యల నుంచి త్వరగా ఉపశమనం పొందుతారంట. ముఖ్యంగా ఇది జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తుందంట.

**2 / 5**

అంతే కాకుండా దానిమ్మ ఆకులను మరగ బెట్టి ఆరసాన్ని ప్రతి రోజూ ఉదయం పరగడుపున లేదా రాత్రి పడుకునే సమయంలో తాగడం వలన అది శరీరానికి మంచి పోషకాలను అందిస్తుందంట. నిద్రలేమి సమస్యను తగ్గిస్తుందంట. అంతే కాకుండా ఈ ఆకుల రసాన్ని ప్రతి రోజూ తాగడం వలన రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుందంట. అంతే కాకుండా దానిమ్మ ఆకులను మరగ బెట్టి ఆరసాన్ని ప్రతి రోజూ ఉదయం పరగడుపున లేదా రాత్రి పడుకునే సమయంలో తాగడం వలన అది శరీరానికి మంచి పోషకాలను అందిస్తుందంట. నిద్రలేమి సమస్యను తగ్గిస్తుందంట. అంతే కాకుండా ఈ ఆకుల రసాన్ని ప్రతి రోజూ తాగడం వలన రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుందంట.

**3 / 5**

అలాగే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు సమస్యలతో బాధపడే వారికి కూడా దానిమ్మ ఆకుల రసం వరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. వీటిని రసాన్ని కాస్త గోరు వెచ్చగా ఉన్నప్పుడు తాగడం వలన జలుబు, దగ్గు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందంట. అలాగే సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు సమస్యలతో బాధపడే వారికి కూడా దానిమ్మ ఆకుల రసం వరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. వీటిని రసాన్ని కాస్త గోరు వెచ్చగా ఉన్నప్పుడు తాగడం వలన జలుబు, దగ్గు సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందంట.

**4 / 5**

వీటికే కాకుండా దానిమ్మ ఆకుల పేస్ట్ చర్మ వ్యాధుల నుంచి కూడా రక్షణకల్పిస్తుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అందువలన తప్పకుండా వీటిని మీ డైట్ లో చేర్చుకోవాలని వారు సూచిస్తున్నారు. ( పై సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా మాత్రమే ఇచ్చినది. వైద్యులు దీనిని ధృవీకరించలేదు) వీటికే కాకుండా దానిమ్మ ఆకుల పేస్ట్ చర్మ వ్యాధుల నుంచి కూడా రక్షణకల్పిస్తుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అందువలన తప్పకుండా వీటిని మీ డైట్ లో చేర్చుకోవాలని వారు సూచిస్తున్నారు. ( పై సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా మాత్రమే ఇచ్చినది. వైద్యులు దీనిని ధృవీకరించలేదు)

# ఈ టీ తాగితే పళ్లు పుచ్చిపోవు బ్యాక్టీరియా కూడా పారిపోతుంది



మన నోటి ఆరోగ్యం అనేది మన శరీర ఆరోగ్యం ఎంత బాగుందో చెప్పే అద్దం లాంటిది. నోరు శుభ్రంగా లేకపోతే పళ్ళ సమస్యలే కాకుండా.. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, గుండె జబ్బులు, షుగర్ వచ్చే అవకాశం కూడా పెరుగుతుంది. అందుకే నోటిని శుభ్రంగా ఉంచుకోవడంతో పాటు మంచి ఆహారం కూడా తినాలి. కింద చెప్పిన పదార్థాలను రోజూ మీ ఆహారంలో చేర్చుకుంటే పళ్ళు బలంగా ఉండటమే కాకుండా చిగుళ్ళను కూడా ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. పాలు, పెరుగు, జున్ను వంటి పాల పదార్థాలలో కాల్షియం, ఫాస్ఫరస్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి పళ్ళ పై ఉండే ఎనామెల్ అనే బలమైన పొరను గట్టిగా చేస్తాయి. దాంతో పళ్ళు బలంగా తయారవుతాయి. రోజూ ఒక కప్పు పాలు లేదా పెరుగు తీసుకోవడం ద్వారా పళ్ళ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు. యాపిల్, జామపండు, క్యారెట్ లాంటి పండ్లను నమలడం వల్ల నోటి లోపల ఉండే చెడు బ్యాక్టీరియాను తొలగించవచ్చు. ఇవి కేవలం పళ్ళకు మాత్రమే కాకుండా.. చిగుళ్ళకు కూడా మంచి చేస్తాయి. ఈ పండ్లలో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల చిగుళ్ళ నుండి రక్తం కారడం, చిగుళ్ళలో మలినాలు చేరడం వంటి సమస్యలు తగ్గుతాయి. పాలకూర, బచ్చలికూర, కాలే వంటి ఆకుకూరలలో విటమిన్ %ూ%, విటమిన్ కాల్షియం, ఫోలేట్ వంటి పోషకాలు చాలా ఉంటాయి. ఇవి చిగుళ్ళకు అవసరమైన పోషకాలను అందించి ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో సహాయపడతాయి. ఆకుకూరలను రోజూ ఆహారంలో చేర్చుకోవడం వల్ల నోటి దుర్వాసన కూడా తగ్గుతుంది. గ్రీన్ టీలో కాటెచిన్స్ అనే సహజ రసాయనాలు ఉంటాయి. ఇవి బ్యాక్టీరియాను అడ్డుకుంటాయి, వాపులను తగ్గిస్తాయి. నోటి లోపల ఏర్పడే చిగుళ్ళ వాపు, ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. ప్రతి రోజు ఒకసారి గ్రీన్ టీ తాగడం వల్ల పళ్ళు పుచ్చిపోకుండా కాపాడుకోవచ్చు. బాదం, జీడిపప్పు, పిస్తా వంటి డ్రై ఫ్రూట్స్ మాత్రమే కాకుండా.. నువ్వులు, శనగలు వంటి విత్తనాలు కూడా కాల్షియం, ప్రోటీన్లతో నిండి ఉంటాయి. ఇవి పళ్ళ కణాలను బలంగా చేయడంతో పాటు, శక్తిని కూడా ఇస్తాయి. పళ్ళ మీద పేరుకుపోయే మలినాలను శుభ్రం చేయడానికి కూడా సహాయపడతాయి. సాల్మన్, మాకెరెల్ వంటి చేపల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి చిగుళ్ళలో ఏర్పడే వాపును తగ్గించే సహజ ఔషధం లాగా పనిచేస్తాయి. పళ్ళ నొప్పులు, ఇన్ఫెక్షన్లను దూరం చేయడంలో ఇవి సహాయపడతాయి. నోటి ఆరోగ్యం బాగుండాలంటే కేవలం బ్రష్ చేయడం, మౌత్ వాష్ వాడటంతో సరిపోదు. మంచి ఆహారపు అలవాట్లు కూడా చాలా ముఖ్యమైనవి. పైన చెప్పిన పదార్థాలను వీలైనంత వరకు మీ రోజువారీ ఆహారంలో చేర్చుకుంటే పళ్ళు ఆరోగ్యంగా, బలంగా ఉంటాయి.

# అబ్బాయిలకు త్వరగా బట్టతల ఎందుకు వస్తుందో తెలుసా ఈ చిన్న తప్పులే కారణం..



అబ్బాయిలకు అమ్మాయిల కంటే భిన్నమైన సమస్యలు ఉంటాయి. అబ్బాయిలకు జుట్టు తక్కువగా పెరుగుతుంది. అందుకే వారి జుట్టు సమస్యలు భిన్నంగా ఉంటాయి. అబ్బాయిలలో సర్వసాధారణమైన సమస్యలు పొడి జుట్టు, చుండ్రు. పొడి జుట్టు, చుండ్రు సమస్యలు అన్ని కాలాల్లో వీరికి సర్వసాధారణం.. జుట్టు సమస్యలు అమ్మాయిలకు మాత్రమేకాదు అబ్బాయిలకు కూడా వస్తాయి. నిజం చెప్పాలంటే.. అబ్బాయిలకు అమ్మాయిల కంటే భిన్నమైన సమస్యలు ఉంటాయి. అబ్బాయిలకు జుట్టు తక్కువగా పెరుగుతుంది. అందుకే వారి జుట్టు సమస్యలు భిన్నంగా ఉంటాయి. అబ్బాయిలలో సర్వసాధారణమైన సమస్యలు పొడి జుట్టు, చుండ్రు. పొడి జుట్టు, చుండ్రు సమస్యలు అన్ని కాలాల్లో వీరికి సర్వసాధారణం. వీటికి షాంపూ లేదా నూనె రాయడం చేస్తే సరిపోదు. జుట్టు సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. జుట్టులో తేమను నిర్వహించడానికి, పొడిబారడాన్ని తొలగించడానికి కొన్ని సహజ నివారణలను ఉపయోగించాలి. ఇది పొడి జుట్టును వదిలించుకోవడమే కాకుండా చుండ్రు వంటి సమస్యలను క్రమంగా నయం చేస్తుంది. దీని కోసం మీకు ఖరీదైన సెలూన్ చికిత్సలు తీసుకోవల్సిన అవసరం లేదు. ఇంట్లో ఈ కింది సింపుల్ చిట్కాలు ట్రై చేయండి.. మీకు ఉంగరాల జుట్టు ఉంటే.. అది పొడిబారడం త్వరగా జరుగుతుంది. ప్రతిరోజూ మీ జుట్టుకు షాంపూ చేయడం వల్ల జుట్టు నుంచి సహజ నూనెలు తొలగిపోతాయి. అందుకే వారానికి రెండుసార్లు మాత్రమే షాంపూ చేసి, మిగిలిన రోజుల్లో మీ జుట్టును నీటితో కడిగితే సరిపోతుంది. జుట్టును సూర్య కిరణాల నుండి రక్షించుకోవాలి. కిరణాలు చర్మాన్ని మాత్రమే కాకుండా జుట్టు బయటి పొరను కూడా దెబ్బతీస్తాయి. ఈ పొర జుట్టు తేమను అసురక్షితంగా ఉంచుతుంది. అందుకే బయటకు వెళ్ళేటప్పుడు టోపీ లేదా స్కార్ఫ్ ఉపయోగించాలి. తద్వారా మీ జుట్టు ఎండ నుంచి రక్షించబడుతుంది. ఉప్పు లేదా క్లోరిన్ కలిగిన నీరు వినియోగిస్తే.. అది నెమ్మదిగా జుట్టులోని తేమను తొలగిస్తుంది. దీని ప్రభావాలను తగ్గించడానికి, నిమ్మకాయ నీరు లేదా ఆపిల్ సైడర్ వెనిగర్ తో జుట్టును శుభ్రం చేసుకోవడం మంచిది. వేడి నీరు జుట్టును డ్రై అయ్యేలా చేస్తుంది. తల నుండి తేమను పీల్చుకుంటుంది. కాబట్టి మీ తల స్నానం చేయడానికి ఎల్లప్పుడూ చల్లని లేదా సాధారణ ఉష్ణోగ్రత కలిగిన నీటిని వాడటం మంచిది. ఇది జుట్టు మెరుపును కాపాడుకోవడానికి సహాయపడుతుంది. షాంపూ ఉపయోగించిన తర్వాత జుట్టులో తేమను లాక్ చేయడానికి లీవ్-ఇన్ కండిషనర్ భలేగా పనిచేస్తుంది. దీన్ని జుట్టుకు అప్లై చేసి 20-30 నిమిషాలు అలాగే ఉంచాలి. తర్వాత నీటితో శుభ్రం చేసుకోండి. ఇది జుట్టు పెరుగుదలను ప్రేరేపించడం ప్రారంభిస్తుంది. పొడిబారడాన్ని తగ్గిస్తుంది. ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించాలని గుర్తుంచుకోండి.

# చీటికి మాటికి జుట్టు విపరీతంగా రాలుతుందా ఈ సింపుల్ చిట్కా ట్రై చేయండి

చీటికి మాటికి జుట్టు విపరీతంగా రాలుతుందా? ఈ సింపుల్ చిట్కా ట్రై చేయండి.. మీకూ జుట్టు రాలుతుందా? దీన్ని నివారించడానికి మనం రకరకాల మార్గాలు ప్రయత్నిస్తుంటాం. కానీ జుట్టు రాలడం మాత్రం ఎంతకూ తగ్గదు. దీంతో జుట్టు రోజురోజుకూ రాలిపోతోందని, బట్టతల వస్తుందని చాలా మంది డిప్రెషన్‌కు సైతం గురవుతుంటారు. వివిధ మందులు, నూనెలు ఎన్ని ప్రయత్నించినా సరైన ఫలితాలు దక్కడం.. నేటి కాలంలో ప్రతి ఒక్కరినీ వేధిస్తున్న సమస్యల్లో జుట్టు రాలడం ఒకటి. దీన్ని నివారించడానికి మనం రకరకాల మార్గాలు ప్రయత్నిస్తుంటాం. కానీ జుట్టు రాలడం మాత్రం ఎంతకూ తగ్గదు. దీంతో జుట్టు రోజురోజుకూ రాలిపోతోందని, బట్టతల వస్తుందని చాలా మంది డిప్రెషన్‌కు సైతం గురవుతుంటారు. వివిధ మందులు, నూనెలు ఎన్ని ప్రయత్నించినా సరైన ఫలితాలు దక్కడం లేదని బాధపడే వారికి నిపుణులు చక్కని పరిష్కారం చూపుతున్నారు. ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా సులభమైన పద్ధతుల్లో ఇంటి వద్దనే వీటిని ట్రై చేయవచ్చు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..

**ఆహారం విషయంలో ఈ జాగ్రత్తలు తప్పనిసరి**

నిజానికి, మనం తినే ఆహారం మన జుట్టు, చర్మాన్ని ప్రభావితం చేస్తుంది. అందువల్ల చర్మం ఆరోగ్యంగా, తాజాగా, ప్రకాశవంతంగా కనిపించాలంటే, జుట్టు బలంగా, పొడవుగా అందంగా ఉండాలంటే పోషకాహారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ముఖ్యంగా ఆహారంలో విటమిన్ అధికంగా ఉండే గుడ్లు, పెరుగు వంటివి చేర్చుకోవాలి.

**ఆముదం నూనె**

ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడంతో పాటు బయటి నుండి జుట్టును పోషించడానికి ఆముదం భలేగా పనిచేస్తుంది. ముందుగా ఓ చిన్న గిన్నెలో నాలుగు టేబుల్ స్పూన్ల ఆముదం నూనె తీసుకోవాలి. దానిలో కొన్ని మెంతులు వేసి బాగా మరిగించాలి. చల్లారాక రాత్రి పడుకునే ముందు ఈ నూనెను తలకు పట్టించాలి. మరుసటి రోజు ఉదయం షాంపూతో తలస్నానం చేయాలి. రాత్రిళ్ల ఇలా చేయడం వల్ల జుట్టు రాలడం క్రమంగా తగ్గుతుంది. ముగ్గురు భార్యలు, 9 మంది పిల్లలు.. పోషించలేక దొంగగా మారిన మొగుడు! టిష్యూ వాడే వారికి అలర్ట్.. ఇవి ఎంత డేంజరో తెలుసా?



ఇంటి కిటికీలో నుంచి రూ.500 నోట్ల వర్షం.. . . అరగంట తర్వాత షాంపూతో తల స్నానం చేయాలి. ఇది తలపై కొత్త జుట్టు పెరగడానికి సహాయపడుతుంది.చీటికి మాటికి జుట్టు విపరీతంగా రాలుతుందా? ఈ సింపుల్ చిట్కా ట్రై చేయండి.. మీకూ జుట్టు రాలుతుందా? కానీ జుట్టు రాలడం మాత్రం ఎంతకూ తగ్గదు. దీంతో జుట్టు రోజురోజుకూ రాలిపోతోందని, బట్టతల వస్తుందని చాలా మంది డిప్రెషన్‌కు సైతం గురవుతుంటారు.

## ఇవి తింటే ఫుల్ ఎనర్జీగా ఉంటారు..! అలసట ఎక్కడికో ఎగిరిపోతుంది..!



పుట్టగొడుగులు మన ఆరోగ్యాన్ని చాలా రకాలుగా బాగు చేయగల శక్తి ఉన్న సహజ ఆహార పదార్థాలు. వీటిని మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి ఎన్నో మంచి ప్రయోజనాలు వస్తాయి. వీటిలో ఉండే ప్రత్యేక పోషకాలు శరీరాన్ని లోపలి నుంచి బలంగా చేస్తాయి. పుట్టగొడుగుల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు మన రోగనిరోధక శక్తిని బలంగా చేస్తాయి. శరీరాన్ని హాని చేసే చెడు పదార్థాల నుండి కాపాడి, వ్యాధులను తట్టుకునే శక్తిని ఇస్తాయి. పుట్టగొడుగుల్లో ఉండే సహజ పోషకాలు శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడతాయి. దీనివల్ల గుండెకు సంబంధించిన జబ్బులు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. బరువు తగ్గాలనుకునే వాళ్ళకు పుట్టగొడుగులు చాలా మంచివి. వీటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. అందుకే డైటింగ్ చేసేవాళ్ళు వీటిని తినడం మంచిది. ఇవి తిన్న తర్వాత తొందరగా ఆకలి వేయదు. తక్కువ ఆహార పదార్థాల్లో విటమిన్ %ఙ% ఎక్కువగా ఉంటుంది. వాటిలో పుట్టగొడుగులు ఒకటి. ఇది ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. పుట్టగొడుగుల్లో విటమిన్ %దీ1, దీ2, దీ3, దీ5, దీ%6 వంటివి చాలా ఉంటాయి. వీటివల్ల శరీర శక్తి పెరిగి, అలసట తగ్గుతుంది. కొన్ని పరిశోధనల ప్రకారం.. పుట్టగొడుగుల్లో క్యాన్సర్ వ్యతిరేక గుణాలు ఉంటాయని భావిస్తున్నారు. ఇవి శరీర కణాలను కాపాడి క్యాన్సర్ రాకుండా నిరోధించగలవు. పుట్టగొడుగులు మానసిక ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి. మెదడు ఆరోగ్యానికి మంచి పోషకాలు వీటిలో ఉన్నాయి. ఇవి జీర్ణవ్యవస్థను బలంగా చేయడంలో ముఖ్యంగా పనిచేస్తాయి. ఫైబర్ ఎక్కువగా ఉండటంతో మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. వీటిలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అందుకే షుగర్ ఉన్నవాళ్లకు ఇవి మంచివి. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. ఫైబర్ తో పాటు సెలెనియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉండటం వల్ల పుట్టగొడుగులు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో సహాయపడతాయి. చెడు పదార్థాలు బయటకు వెళ్లే ప్రక్రియను వేగంగా చేస్తాయి. పుట్టగొడుగుల్లో ఉండే విటమిన్లు, మినరల్స్ వల్ల చర్మం ఆరోగ్యంగా కనిపిస్తుంది, జుట్టు అందంగా మెరుస్తుంది. పుట్టగొడుగులను రెగ్యులర్ గా ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి శక్తి, మనసుకు ప్రశాంతత, శరీరం శుభ్రంగా ఉండటం అన్నీ కలుగుతాయి. అయితే, శుభ్రంగా ఉంచిన, సరిగ్గా వండిన పుట్టగొడుగులనే తినడం మంచిది.

## బాదం ఎక్కువగా తింటున్నారా..? నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసా..?



బాదం పప్పు చాలా మంచి పోషకాలు ఉన్న ఆహారం. దీనిలో ఉండే విటమిన్లు, మినరల్స్, మంచి కొవ్వుల వల్ల శరీరానికి శక్తి వస్తుంది. ఆకలిని కూడా అదుపులో ఉంచుతుంది. అయితే ఏ ఆహారాన్నైనా ఎక్కువగా తింటే మంచిది కాదు.. కొన్ని సమస్యలు రావచ్చు. ముఖ్యంగా బాదం పప్పును ఎక్కువ తింటే కొన్ని చెడు ప్రభావాలు తప్పవు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. బాదం ఎక్కువగా తినడం వల్ల కొందరికి అలర్జీలు రావచ్చు. దీనిలో ఉండే ప్రోటీన్లు, నూనె పదార్థాలు శరీరానికి సరిపడకపోతే దద్దుర్లు, చర్మంపై ఎరుపు రంగు మచ్చలు, అలర్జీ లాంటి సమస్యలు ఏర్పడవచ్చు. బాదం పప్పులో కొంతవరకు నూనె ఎక్కువగా ఉంటుంది. దీన్ని ఎక్కువ తింటే జీర్ణక్రియపై ప్రభావం చూపుతుంది. ఇది కొన్నిసార్లు కడుపు నొప్పి, వాంతులు లేదా వికారం లాగా కనిపించవచ్చు. ముఖ్యంగా ఖాళీ కడుపుతో ఎక్కువ తింటే ఈ సమస్యలు మరింత ఎక్కువగా ఉండవచ్చు. బాదంలో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. దానితో పాటు కొవ్వు పదార్థాలు కూడా పుష్కలంగా ఉంటాయి. ఒక పరిమితికి మించి తింటే శరీరంలో ఎక్కువ కేలరీలు చేరి కొవ్వుగా పేరుకుపోయే అవకాశం ఉంది. ఇది చాలా కాలానికి బరువు పెరగడానికి కారణమవుతుంది. బాదం పప్పులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. తక్కువగా తింటే ఇది అరుగుదలకు మంచిది. కానీ ఎక్కువగా తింటే గ్యాస్ రావడం, కడుపు బరువుగా అనిపించడం, కడుపు నిండిన ఫీలింగ్ వల్ల అసౌకర్యం కలగడం లాంటి సమస్యలు వస్తాయి. ఫైబర్ త్వరగా అరక్కపోవడం వల్ల ఈ రకమైన సమస్యలు ఉంటాయి. బాదంలో ఆక్సలేట్స్ అనే పదార్థాలు ఉండే అవకాశం ఉంది. ఇవి ఎక్కువైతే కిడ్నీల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా ఇప్పటికే కిడ్నీ సమస్యలు ఉన్నవారు బాదం ఎక్కువగా తినడం మానుకోవడం మంచిది. బాదం తొక్కతో తినడం వల్ల లేదా సరిగ్గా శుభ్రం చేయని బాదాలు తినడం వల్ల శరీరంలో సైనైడ్ వంటి హానికరమైన పదార్థాలు చేరే ప్రమాదం ఉంది. ఇది తక్కువగా ఉన్నా ఎక్కువగా తినడం వల్ల శరీరంపై చాలా కాలం పాటు ప్రభావం చూపవచ్చు. బాదం ఆరోగ్యానికి కచ్చితంగా మంచిది. కానీ ఎక్కువగా తింటే శరీరానికి హానికరమే. రోజుకు 5 నుంచి 6 బాదం పప్పులు మాత్రమే మితంగా తీసుకోవడం మంచిది.

## ఈ పండు అన్ని సమస్యలకు పరిష్కారం..! తిని మస్తు లాభాలు పొందండి..!



పైనాపిల్ అనేది తీపి రుచితో పాటు ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పండు. ఇందులో శరీరానికి అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇది తినడం వల్ల శక్తి లభిస్తుంది. ఆరోగ్య నిపుణుల మాట ప్రకారం ఈ పండు ఎన్నో సమస్యలకు పరిష్కారంగా మారుతుంది. రోజూ కొంతమేర తినడం వల్ల ఆరోగ్యపరంగా మంచి మార్పులు కనపడతాయి. గుండె ఆరోగ్యం ప్రతి ఒక్కరికీ చాలా ముఖ్యం. పైనాపిల్ తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉండే అవకాశం పెరుగుతుంది. ఇది గుండె పని తీరును సమతుల్యంగా ఉంచే విధంగా పని చేస్తుంది. గుండె బలహీనత తగ్గి శక్తి పెరగడానికి సహాయపడుతుంది. వయసు పెరిగే కొద్దీ గుండె బలంగా ఉండటం అవసరం కాబట్టి ఈ పండు ఉపయోగపడుతుంది. జీర్ణక్రియ సరిగా లేకపోతే ఎన్నో ఆరోగ్య సమస్యలు వస్తాయి. పైనాపిల్ తినడం వల్ల జీర్ణ వ్యవస్థ మెరుగవుతుంది. ఇందులో ఉండే ఎంజైములు ఆహారాన్ని త్వరగా జీర్ణం చేయడంలో సహాయపడతాయి. గ్యాస్, కడుపు బరువుగా ఉండటం వంటి సమస్యలు తగ్గుతాయి. రోజూ తక్కువ మోతాదులో ఈ పండును తినడం మంచిది. మన శరీరాన్ని రక్షించే రోగనిరోధక శక్తి బలంగా ఉండాలి. పైనాపిల్ తినడం వల్ల శరీరం తక్షణం వేడి, జలుబు, దగ్గు వంటి ఇన్ఫెక్షన్ల నుంచి బయటపడుతుంది. ఇందులో ఉండే విటమిన్ %జ% శరీరానికి రక్షణగా పనిచేస్తుంది. మానసిక ఒత్తిడిని తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. వృద్ధాప్యం వచ్చిన తరువాత ఎముకలు బలహీనపడుతుంటాయి. పైనాపిల్ తినడం వల్ల ఎముకలు బలంగా మారుతాయి. ఇది దినచర్యలో భాగంగా తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఎక్కువ. ఇందులో ఉండే మాంగనీస్ అనే ఖనిజం ఎముకల నిర్మాణంలో కీలకంగా పని చేస్తుంది. ఈ పండు ఎముకల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. బరువు తగ్గాలనుకునే వారు ఆహారంలో జాగ్రత్తలు తీసుకోవాలి. పైనాపిల్ తక్కువ క్యాలరీలు కలిగి ఉండటం వల్ల ఈ పండును తిన్నా బరువు పెరగరు. పైగా ఇది తీపి రుచి కలిగినప్పటికీ ఆరోగ్యానికి హాని చేయదు. ఎక్కువ నీటిశాతం ఉండటం వల్ల కడుపు నిండిన అనుభూతి కలుగుతుంది. దీని వల్ల ఆకలిని తగ్గించుకోవచ్చు. చర్మం మెరవాలంటే సరైన పోషణ అవసరం. పైనాపిల్ తినడం వల్ల చర్మం ప్రకాశిస్తుంది. ముడతలు తగ్గుతాయి. ఈ పండు పొడిబారిన చర్మానికి తేమను అందిస్తుంది. పింపుల్స్ వంటి సమస్యలు తగ్గుతాయి. ఆరోగ్యకరమైన చర్మం కోసం దీనిని ఆహారంలో చేర్చడం మంచిది. పైనాపిల్ గుండె, జీర్ణక్రియ, రోగనిరోధక శక్తి, ఎముకలు, బరువు నియంత్రణ, చర్మం వంటి అనేక భాగాలకు మేలు చేస్తుంది.